

### మూడు గంటల కరెంటు వస్తే వలస పోవుడే..

కాం[గెసోళ్లు మూడు గంటలపాటు విద్యుత్తును సరఫరా చేస్తే అన్నదాతలు వ్యవసాయాన్ని బంద్‌పెట్టుకొని పట్నాలకు వలసపోవాల్సిందే. మూడు గంటల కరెంట్‌తో ఒక్క పొలం కూడా సరిగ్గా తడువదు. దీంతో పంటలు ఎండిపోయి అన్నదాతలు అప్పుల పాలవుతారు. పంటలన్నీ బీడుగా మారుతాయి. కాంగ్రెస్ నాయకులకు వ్యవసాయంపై అవగాహన లేకనే అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారు. రైతులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రానీయం. అన్నదాతలమంతా సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం. **ఇలిటం జంగయ్య, రైతు. ఖుదావంద్‌పూర్, పరిగి మండలం**



# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



### ధరణిని తీసేస్తమంటే కాంగ్రెస్‌ను తరుముతం

ధరణి పోర్టల్‌ను తీసేస్తమంటే రైతులందరరూ కలిసి కాంగ్రెస్ నాయకులను తరిమితరిమి కొడతారు. ధరణి లేకముందు పైరవీకారులదే రాజ్యంగా ఉండేది. సీఎం కేసీఆర్ ధరణిని అందుబాటులోకి తేవడంతో ఎవరికీ రూపాయి ఇవ్వకుండా క్షణాల్లోనే భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. దీనిని తీసేస్తే మళ్లీ పాత రోజులొస్తాయి. రైతులకు కష్టాలు మొదలవుతాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేదిలేదే.. అందుకే రైతులందరం బీఆర్ఎస్ వెంటే ఉంటాం. **-నరేశ్‌గౌడ్, దుద్యాల**

### వ్యవసాయం పడావ్ పడ్డట్టే..



కాం[గెసోళ్లు మూడు గంటల కరెంటు అని కొత్త కథ షురూ చేశారు. ఇక వ్యవసాయం పడావ్ పడ్డట్టే. ఎవరూ ఎవుసం చేయరు. అన్నదాతలు వలసలు వెళ్లాల్సి వస్తుంది. నిజానికి సీఎం కేసీఆర్ సార్ అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతుల బతుకులు బాగుపడ్డాయి. అంతా మంచిగా ఉందంటే కాం[గెసోళ్లు దరి[ద్రం వట్టినట్లు పట్టారు. ఆ 10 హెచ్‌పీ మోటర్లు వద్దు. కాం[గెసోళ్లూ వద్దు.. సీఎం కేసీఆర్‌కే మా మద్దతు.

**-రాఘవరెడ్డి రైతు, మద్దూర్ (కొత్తపల్లి)**

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కష్టాలే..

**మూడు గంటల కరెంట్‌తో ముప్పు తప్పలే**



**మూడు గంటల విద్యుత్తు సరఫరాతో ముప్పు తిప్పలే నని.. పది హెచ్‌పీ మోటర్లతో ట్రాన్స్‌ఫార్మర్లు పటాకుల్లా పేలిపోతాయని వికారాబాద్ జిల్లాలోని అన్నదాతలు మండిపడుతున్నారు. ఆ కరెంట్‌తో పొలంలోని ఒక భాగం కూడా తడవక.. పొలాలు ఎండిపోయి తిండిగింజలు కూడా రాని పరిస్థితులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పొలాలు పడావుగా మారి.. అప్పులు పెరిగి.. మళ్లీ వలసలు వెళ్లే పరిస్థితి వస్తుందని భయాందోళన చెందుతున్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అని మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులకు వ్యవసాయంపై సరైన అవగాహనలేదని అందుకే అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని పేర్కొంటున్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ప్రస్తుతం వ్యవసాయం పండు గలా సాగుతుండగా ..అన్నదాతలు ఆనందంగా జీవిస్తున్నారన్నారు. 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా వంటి వాటితో సంబురంగా బతుకుతున్న అన్నదాతల బతుకుల్లో నిప్పులు పోయాలనుకుంటున్న కాంగ్రెస్‌ను అధికారంలోకి రానివ్వబోమని.. సీఎం కేసీఆర్ వెంటే తమంతా ఉంటామని.. హస్తం పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని జిల్లా రైతులు బాహాటంగానే స్పష్టం చేస్తున్నారు.**

### మూడు గంటలిస్తే మళ్లీ మునుగుడే



మూడు గంటల కరెంటిస్తే రైతులంతా మళ్లీ ఎనుకటి బాటపటాల్సిందే. ఇష్టమచ్చినప్పుడు సరఫరా చేస్తే బాయిల వద్దకెళ్లి ప్రమాదాల బారిన పడుతరు. అటు ట్రాన్స్‌ఫార్మర్లు, ఇటు మోటర్లు కూడా కాలిపోతయి. రైతులు అప్పుల పాలు కావాల్సి వస్తది. కాబట్టి కాంగ్రెస్ వాళ్లు వద్దే వద్దు..సీఎం కేసీఆర్‌కే నా మద్దతు.

**-అంజిలయ్య, రైతు, సాలార్‌నగర్, గండీడ్**

### ఏడాదికి రెండు పంటలు పండుతున్నాయి



రైతులకు నిరంతర విద్యుత్తును సరఫరా చేస్తుండటంతో ఏడాదికి రెండు పంటలను సాగు చేసుకుంటూ ఆనందంగా జీవిస్తున్నాం. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నట్లు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్‌తో ఏ మూలకు పొలం తడవదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతే 24 గంటలు విద్యుత్ ఇవ్వడంతో రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటున్నారు. నా మద్దతు కేసీఆర్‌కే.

**-ఎర్రోళ్ల ఆంజనేయులు, అంతారం, ధారూరు**

### కరెంటు కోసం చాలా ఇబ్బందిపడ్డాం



కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం గోస పడ్డాం. రాత్రిపూట కరెంటు వస్తే మేల్కొని పొలాలకు వెళ్లి నీళ్లు పారించినం. ఇచ్చిన కరెంటు కూడా సరిగ్గా సరఫరా చేయలేదు. మూడు గంటల కరెంటు ఇస్తమంటున్న రేవంత్‌రెడ్డి మాటలు నమ్మి మళ్లీ పాత రోజులను తెచ్చుకోలేము. మూడు గంటల కరెంటు ఏ మూలకు సరిపోదు. పది హెచ్‌పీ మోటర్లను ఒకే సారి ఆన్ చేస్తే పటాకుల్లా పేలిపోతాయి .రైతులకు ఇప్పుడు కరెంటు మంచిగా వస్తున్నది. ఎప్పుడు పోతలేదు. కేసీఆర్ సీఎం అయినప్పటి నుంచి ఎవుసం లాభంగా ఉంది. బోర్లలో పుష్కలంగా నీళ్లున్నాయి. పంటలు పండించుకుంటున్నాం. కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేదిలేదు.. రైతులమంతా బీఆర్ఎస్ వెంటే ఉంటాం.

**- వెంకటేశ్, వడిచెర్ల, బొంరాస్‌పేట**

### 10 హెచ్‌పీ మోటర్ వాడితే మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి

మూడు గంటల కరెంటుపై కాంగ్రెసోళ్లు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వ్యవసాయానికి మూడు గంటల కరెంటిస్తే ఒక్క పొలం కూడా పూర్తిగా తడువదు. 10 హెచ్‌పీ మోటర్ వాడితే లోవోల్టేజీ సమస్య ఏర్పడి మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. పంటలు ఎండిపోతాయి. ఖర్చు లు పెరుగుతాయి. ఆ పార్టీని అధికారంలోకి రానీయొద్దు. బీఆర్ఎస్‌కే నా ఓటు.



**-రాములు, చంద్రయాన్‌పల్లి, మోమిన్‌పేట**

### కాంగ్రెస్ వచ్చుడొద్దు.. కరెంట్ ఇచ్చుడొద్దు

**లక్ష్మయ్య పంచలింగాల్, మర్పల్లి**



తెలంగాణ వచ్చిన తర్వాత ఆర్థికంగా ఇబ్బందులన్నీ పోయినయ్. వానలు పడకపోయినా బోరు నీళ్లతో పంటలను పండించుకుంటున్నాం. 24 గంటల కరెంటు సరఫరాతోనే అది సాధ్యమైంది. యాసంగిలోనూ ఎలాంటి రంది లేకుండా పంటలను పండించుకుంటున్నాం. కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు సరిపోతుందని అంటున్నారు. గతంలో వీళ్ల ప్రభుత్వాలు చెయవట్టే వ్యవసాయం దండుగ అనిపించేది. గిప్పుడిప్పుడే ఎవుసం పండుగైంది. మళ్లా వీళ్లు వస్తే ఇగ ఉన్నది పోతది.. కష్టాలన్నీ మీద పడుతయ్. రైతులకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్‌కు అందరం మద్దతుగా నిలువాలె.

### కాంగ్రెసోళ్లు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారు

**బిచ్చప్ప, రైతు, బుద్దారం, పెద్దేముల్**



2014 ముందున్న పరిస్థితి అందరికీ తెలిసిందే. గతంలో ఏ అర్ధరాత్రో .. అపరాత్రో కరెంట్ రెండు మూడు గంటలు వచ్చి పోయేది. రైతులంతా పొలాల్లో పడిగాపులు కాసేవారు. అక్కడే పడుకొని పంటలను తడుపుకునే దుస్థితి ఉండేది. పాములు, తేళ్లు కుట్టి చనిపోయినోళ్లు కూడా ఎందరో ఉన్నారు. 3 గంటలు ఇచ్చే కరెంట్ రైతులకు ఏమాత్రం సరిపోదు. ఇప్పుడున్న పద్ధతే కావాలి. నాడు కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల కరెంట్ ఇస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సమస్యలు పరిష్కారమయ్యాయి. రైతులకు ప్రాధాన్యత పెరిగింది. కాంగ్రెసోళ్ల అధికారంలోకి వచ్చేదుకు సాధ్యంకాని హామీలిస్తున్నారు. వారిని నమ్మొద్దు. రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కే నా మద్దతు.

### మళ్లీ దళారులొస్తారు..

**రాములు, బషీరాబాద్**



కాంగ్రెస్ ధరణిని తీసేసి మళ్లీ పాత విధానం తెస్తే రైతులకు ఇబ్బందులు తప్పవు. దళారుల వ్యవస్థ మళ్లీ పుట్టుకొస్తుంది. ఇంతకు ముందు వీఆర్‌వోలు, వీఆర్ఏలు ఉన్నప్పుడు తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్తే పైసలేకుంటే పను లు జరిగేవికాదు. పాసు బుక్కులు, మ్యుటేషన్ల కోసం తిరిగి, తిరిగి యాష్టకువచ్చేది. ఇప్పుడు అలాంటి సమస్య ల్లేవు. నిమిషాల్లోనే రిజిస్ట్రేష న్లు అవుతున్నాయి. పాస్‌బుక్‌లు ఇంటికే వస్తున్నాయి. ధరణిని తీసేస్తామన్న కాంగ్రెసోళ్లు అధికారంలోకి వచ్చేది ఉందా.. ? సచ్చేది ఉందా..? ..మేమంతా కేసీఆర్ వెంటే..

### కాంగ్రెస్ వద్దు.. ధరణియే ముద్దు

**శ్రీను, సయ్యద్‌పల్లి, మోమిన్‌పేట**




సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో భూరికార్డులు పదిలంగా ఉన్నాయి. అందులో వివరాలన్నీ పకడ్బందీగా ఉంటాయి. ధరణి రికార్డులో నమోదైన భూమి వివరాలు, యజమాని వేలిముద్ర, అనుమతి లేకుండా రికార్డులు మార్చేందుకు ఎవరికీ సాధ్యం కాదు. కాంగ్రెస్ వస్తే ధరణి పోర్టల్‌ను తీసేస్తామంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూమాత పోర్టల్‌ను ప్రవేశపెడితే భూరికార్డులన్నీ అస్తవ్యస్తంగా మారుతాయి. కౌలుదారు, అనుభవదారు కాలాలు పెడతామని చెప్పుతున్నారు. దానివల్ల పంచాయితీలు జరుగుతాయి. ప్రస్తుతం నడుస్తున్న ధరణి పోర్టల్ మంచిగా ఉంది. రైతులకు అండగా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే ఓటు వేస్తా. కేసీఆర్‌కే నా మద్దతు.

# ధరణి పోర్టల్‌ను తీసేస్తే.. దళారీ వ్యవస్థే..

- కాంగ్రెస్ నేతల మాటలపై అన్నదాతల కన్నెర్ర
- ధరణితోనే రైతులకు మేలని వ్యాఖ్య

వికారాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): ధరణి పోర్టల్‌తో రైతులకు ఎంతో మేలు జరుగుతున్నది. పారదర్శక సేవలందుతున్న ధరణిపై కాంగ్రెస్ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని చేస్తున్న ప్రకటనలపై జిల్లా రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. సాఫీగా సేవలందుతున్న ధరణిని తొలగిస్తే మళ్లీ గందరగోళ పరిస్థితులు ఏర్పడి, రిజిస్ట్రేషన్ మొదలుకొని మ్యుటేషన్, సక్సేషన్ తదితర ప్రక్రియల కోసం నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా అవినీతి, అక్రమాలు మళ్లీ మొదలవుతాయని పేర్కొంటున్నారు. గతంలో ఒక్కో వ్యక్తికి రెండు, మూడు ఖాతాలతోపాటు పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేసేవారు. అయితే ధర ణి అందుబాటులోకి వచ్చిన అనంతరం ఒక వ్యక్తికి ఒకే ఖాతా ఉండేలా రెండు, మూడు ఖాతాలను కలిపి ఒకే పాసు పుస్తకాన్ని జారీ చేస్తున్నారు. అంతేకాకుండా సబ్ రిజిస్ట్రార్ల వద్ద డిజిటల్ సంతకానికి 20-30 నిమిషాలు సమయం పట్టగా, ధరణి అందుబాటులోకి వచ్చిన తర్వాత నిమిషాల్లోనే డిజిటల్ సంతకం పూర్తవుతున్నది. ధరణితో డబుల్ రిజిస్ట్రేషన్లకు ఆస్కారం లేకుండా పోయింది. ఒకరి ఆస్తిని మరొకరు విక్రయించేందుకు వీలు లేకుండా పకడ్బందీగా ఉన్నది. ధరణి రాకముందు మ్యుటేషన్‌తోపాటు తదితరాలకు సంబంధించి మీసేవాలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉండేది. ధరణి వచ్చిన తర్వాత తహసీల్దార్ల వద్దనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరుగుడడంతో.. దరఖాస్తు ఏ అధికారి వద్ద పెండింగ్‌లో ఆన్‌లైన్‌లో సులువుగా తెలుసుకోవచ్చు. మ్యుటేషన్, సక్సెషన్స్, ల్యాండ్ వాల్యూ సర్టిఫికెట్ తదితరాలకు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా నిర్ణీత గడువులోగా జారీ చేస్తున్నారు.

### కాంగ్రెస్‌ను ఓడిస్తాం



ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత గ్రామాల్లో రైతులకు భూముల పంచాయితీ తప్పింది. అప్పట్లో పట్వారీలు అప్పుడప్పుడు ఒకల భూమిని ఇంకొకరి పేరున డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేసేవారు. దీనివల్ల రైతుల మధ్య గొడవలు జరిగి పంచాయితీల కోసం పెద్ద మనుషుల చుట్టూ తిరిగేది. ఇప్పుడు ధరణి పోర్టల్‌లో ఒక్కసారి భూమి ఎక్కిందంటే భూమి భద్రంగా ఉన్నట్లే. గత కాంగ్రెస్ హయాంలో నీటి తీరువ, కరెంట్ బిల్లులు, లోన్లు కట్టాలని రైతులను ఇబ్బందిపెట్టేది. ఇప్పుడు కరెంట్ బిల్లులు కట్టుడులేదు. నీటి తీరువ బంద్ అయింది. లోన్‌లు కూడా కొంత మాఫీ అయినయ్. ధరణి తెచ్చి సీఎం కేసీఆర్ మంచిచేసిండు. అన్నదాతకు అండగా ఉన్న ముఖ్యమంత్రికే నా మద్దతు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిస్తాం.

**పెద్దరగళ్ల లాజరస్, రైతు. పరిగి**

### హస్తం పార్టీకి బుద్ధి చెబుతాం



ధరణి పోర్టల్‌తోనే రైతుల భూములు భద్రంగా ఉంటాయి. రైతు వేలి ముద్ర పెడితేనే ఇంకొకరి పేరు మీదకు భూమి మారుతుంది. రైతుల ప్రమేయం లేకుండా వారి భూమిని ఇంకొకరు మార్చుకొనేందుకు అస్సలు వీలులేదు. అలాగే రిజిస్ట్రేషన్ కూడా 15 నిమిషాల్లోనే పూర్తవుతుంది. ఏ దళారీ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు అంటున్నట్లు భూమాత పోర్టల్‌ను తీసుకొస్తే మళ్లీ పాత రోజులు వచ్చినట్లే. తహసీల్దార్ కార్యాలయం మొదలు గ్రామాల్లో దళారులే రాజ్యం ఏలుతారు. కౌలుదారు, అనుభవదారు కాలం పెడితే మళ్లీ చిక్కులు వచ్చినట్లే. మళ్లా కొట్లాటలు మొదలవుతయ్. కొందరు భూములను కౌలుకు ఇస్తే పట్వారీల ద్వారా తమ పేరు మీద పట్టా చేయించుకున్న సందర్భాలు అనేకంగా చూసినం. ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూముల సమస్యను తీర్చిన సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే నా మద్దతు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటేసి గెలిపిస్తా.

**-ఆంజనేయులు, మాజీ సర్పంచ్ రైతు చెల్లాపూర్, కులకచర్ల మండలం**



### మళ్లీ పాత రోజులే.. బాబు, రెడ్డిఘణపూర్, బషీరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ పాత రోజులను తీసుకొచ్చేందుకు కుట్ర పన్నుతున్నది. సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా పథకాలతో రైతులను ఆదుకుంటున్నారు. మా బతుకులు బాగుండడం కాంగ్రెస్ నాయకులకు ఇష్టం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్‌తోనే 10 హెచ్‌పీ మోటర్లతో పొలానికి నీటిని పారించవచ్చని రేవంత్‌రెడ్డి చెప్పడం అవివేకం. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోసం గోసలు పడ్డం. ఆ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ రోడ్డెక్కి కరెంట్ కోసం ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి వస్తుంది. అందుకే 24 గంటల కరెంట్ సరఫరా చేసే సీఎం కేసీఆర్ సార్‌కు అండగా ఉంటా. కాం[గెసోళ్లను నమ్మితే నిండా మునుగుతాం.



### ఇప్పుడున్న కరెంటే బాగున్నది..

తెలంగాణ రాకముందు కరెంట్‌కు చాలా ఇబ్బందయ్యింది. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో కరెంట్ బాధలు తప్పాయి. ఇప్పుడు నిరంతరంగా ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో పంటలు బాగా పండుతున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే మూడు గంటల కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. వారు వచ్చి మూడు గంటల కరెంట్ ఇస్తే పంటలు సరిగ్గా పండవు. దీంతో భూములన్నీ బీడుగా మారుతాయి. మళ్లీ పాత రోజులు వస్తాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యవసాయం అంటే తెలియనట్లున్నది. టీవీల్లో చూస్తే ఆనాడు రైతులు పడ్డ కష్టాలు తెలుస్తాయి. ఇప్పుడున్న 24గంటల కరెంటే మంచిగున్నది. కాం[గెసోళ్లకు ఓటు వేయొద్దు. రైతుల బాగుకు కృషి చేస్తున్న కేసీఆర్ సార్‌కే నా ఓటు. **-ఎముకంటి వెంకటయ్యగౌడ్, ఇప్పాయిపల్లి, కులకచర్ల మండలం**



### ధరణిని తీసేస్తే ఆగమే..

ధరణి పోర్టల్‌ను తీసివేస్తే రైతులు మళ్లీ దోపిడీకి గురవుతారు. కాంగ్రెస్ నేతలకు రైతులు సల్లగుండడం ఇష్టం లేదు. కొత్త పోర్టల్ వస్తే రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. పటేల్, పట్వారీ వ్యవస్థతో భూములు తారుమారయ్యే ప్రమాదం ఉన్నది. లంచాలు ఇవ్వకపోతే అధికారులు పని చేయరు. గతంలో ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరుపై రాసేటోళ్లు. అలాంటి మోసాలు జరగొద్దనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ ధరణిని తెచ్చి రైతు భూమికి భద్రత కల్పించిండు. రైతు బీమా కల్పిస్తుండు. వడ్లు కొనుగోలు చేసి డబ్బులు నేరుగా మన అకౌంట్లో వేస్తుండు. కాంగ్రెస్ కపట నాటకాన్ని ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతా. సీఎం కేసీఆర్‌కే నా మద్దతు. **-నర్సింహులు, వికారాబాద్**



### కాంగ్రెస్‌కు ఓటేస్తే అష్టకష్టాలే..

గతంలో ధరణి లేకపోవడంతో మధ్యవర్తులు, పట్వారీలదే రాజ్యం. పట్వారీకి లంచం ఇవ్వనిదే పహాణీ కూడా ఇయ్యకపోతుండే. భూములకు సంబంధించి ఏది కావాలన్నా తహసీల్ ఆఫీస్, పట్వారీ ఇంటి చుట్టూ తిరగాల్సి వచ్చేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ పుణ్యమా అని ధరణి తీసుకొచ్చిండు. పట్వారీల వ్యవస్థ లేకుండా చేసిండు. ధరణి స్థానంలో భూమాత పోర్టల్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తానంటున్నది. కౌలుదారు కాలం పెట్టి భూములను రైతులను నట్టేట ముంచుదామనే కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆలోచన ఉన్నట్లున్నది. రైతులు భయంతో ఎవరికీ కౌలుకు ఇవ్వడానికి ముందుకు రారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చేది లేదు..సచ్చేది లేదు. అందువల్ల బీఆర్ఎస్‌కే నా మద్దతు. **-బోయిని దేవేందర్, బుద్దారం గ్రామం, పెద్దేముల్**